విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 211 | volume: 1, Issue:211 | శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## మలయాళ భాష గౌరవానికి గుర్తింపు



**న్యూఢిల్లీ:** కేరళ రాష్ట్రానికి అధికారికంగా 'కేరళం' అనే పేరును గుర్తించిన నిర్ణయంపై మలయాళ సాహితీవేత్తల బృందం ప్రధాని నరేంద్ర మోదీను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రానికి స్థానిక ఉచ్చారణను ప్రతిబింబించే పేరును అంగీకరించడం భాషా గౌరవానికి సంకేతమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కేరళం మరియు మలయాళ భాష పట్ల సాహితీవేత్తల అంకితభావం తనను ఆకట్టుకుందని తెలిపారు. ఈ సమావేశం ఎంతో సార్థకంగా, లోతైన ఆలోచనలకు దారితీసిందని పేర్కొన్నారు. భాషా వైవిధ్యాన్ని గౌరవించడం భారతదేశ ప్రత్యేకత అని అన్నారు. మలయాళ సాహిత్యం దేశ సాంస్కృతిక సంపదలో ముఖ్యమైన భాగమని, ప్రాంతీయ భావోద్వేగాలకు గౌరవం ఇవ్వడం జాతీయ ఏకత్వాన్ని బలపరుస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. కేరళం అనే పేరుతో రాష్ట్ర ప్రజల భావజాలం, సంస్కృతి మరింత ప్రతిఫలిస్తుందని సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. భాషా పరిరక్షణ, సంస్కృతి గౌరవానికి ఈ నిర్ణయం ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో ముగిసినట్లు సమాచారం.

## లక్సెంబర్గ్ ప్రతినిధులతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ న్యూఢిల్లీలో లక్సెంబర్గ్ ఆర్థిక మంత్రి గిల్లెస్ రోత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ భేటీలో భారతదేశంలో లక్సెంబర్గ్ రాయబారి క్రిస్టియన్ బీవర్, సీనియర్ ప్రభుత్వ సలహాదారు లూక్ ఫెల్లర్, సీఎస్సీఎఫ్ డైరెక్టర్ జనరల్ క్లాడ్ మార్క్స్, లక్సెంబర్గ్ ఫర్ ఫైనాన్స్ డిప్యూటీ సీఈఓ సైమన్ గోర్బట్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక రంగంలో ద్వైపాక్షిక సహకారం, పెట్టుబడుల అవకాశాలు, ఆర్థిక సేవల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి పరస్పర ఆసక్తి వ్యక్తమైందని వర్గాలు తెలిపాయి. భారత–లక్సెంబర్గ్ సంబంధాలను మరింత బలపరచడంలో ఈ సమావేశం కీలకంగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## జైసల్మేర్‌లో ప్రచండ్ హెలికాప్టర్‌లో రాష్ట్రపతి విహారం



**జైసల్మేర్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌లో సుమారు 25 నిమిషాల పాటు విహరించారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని జైసల్మేర్ జిల్లాలో ఈ సోర్టీ నిర్వహించారు. జైసల్మేర్ వైమానిక దళ స్థావరం నుంచి హెలికాప్టర్ టేకాఫ్ తీసుకుంది. టేకాఫ్‌కు ముందు హెలికాప్టర్ సామర్థ్యాలపై కెప్టెన్ రాష్ట్రపతికి వివరణ ఇచ్చారు. అనంతరం కాక్‌పిట్ నుంచి ఆమె ప్రజలకు చేతులు ఊపారు. స్వయం సమృద్ధికి శక్తివంతమైన సంకేతంగా ప్రచండ్ హెలికాప్టర్ నిలుస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. జైసల్మేర్ గగనతలంలో విహరిస్తున్నానని, దేశాన్ని కాపాడుతున్న వీర సైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని కాక్‌పిట్ నుంచే సందేశం ఇచ్చారు. సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని, జై హింద్, జై భారత్ అని ఆమె పేర్కొన్నారు. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ సమీపంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. ఇక్కడే సాయంత్రం వాయు శక్తి పేరుతో విన్యాసాలు నిర్వహించనున్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రూపొందించిన ఎల్‌సీహెచ్ ప్రచండ్ హెలికాప్టర్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేయబడింది. ఆధునిక అవియానిక్స్, రాత్రివేళ దాడి సామర్థ్యం, గగనతలంలోనే శత్రు లక్ష్యాలను ఛేదించే క్షిపణులు మోసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉంది. ఎడారి ప్రాంతాల్లోనూ సమర్థంగా పనిచేసే ఈ హెలికాప్టర్ భారత రక్షణ రంగ స్వయం సమృద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది.

## ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన భట్టి విక్రమార్క



**-వివాహ ఆహ్వాన పత్రిక అందజేత...**
**-మంత్రి శ్రీధర్ బాబు సైతం పాల్గొనడం...**
**-మర్యాదపూర్వక భేటీగా చర్చ...**

**అమరావతి:** తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఇవాళ కలిశారు. ఈ సందర్భంగా పరస్పర అభివాదాలు తెలియజేసుకున్నారు. తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అయ్యన్నపాత్రుడికి భట్టి విక్రమార్క అందజేశారు. జరగబోయే వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఆహ్వానాన్ని అయ్యన్నపాత్రుడు సాదరంగా స్వీకరించినట్లు సమాచారం. ఈ భేటీ మర్యాదపూర్వకంగా సాగినట్లు తెలిసింది. రెండు రాష్ట్రాల నాయకుల మధ్య సౌహార్ద వాతావరణం కొనసాగుతుందనే సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వ్యక్తిగత వేడుకల సందర్భంలో పరస్పర ఆహ్వానాలు, కలయికలు స్నేహపూర్వక సంబంధాలకు దోహదం చేస్తాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## అవినీతి అరాచకమే కాంగ్రెస్ పాలన జోడెడ్లు కేటీఆర్




**హైదరాబాద్:** కాంగ్రెస్ పాలనలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన ప్రజాప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు విశేష మద్దతు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో ప్రజల విశ్వాసం గులాబీ జెండాపైనే ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన కొనసాగుతోందని కేటీఆర్ ఆరోపించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి సంఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన చర్యలని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. రైతు బంధు, ఎరువుల సరఫరా అంశాల్లో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేయవచ్చని హెచ్చరిస్తూ, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కోల్‌కతాలో భారీ భూకంపం



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా నగరంలో గురువారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపిన వివరాల ప్రకారం, భూకంపం శుక్రవారం మధ్యాహ్నం 1:22 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రతతో ఆకట్టుకుంది. భూకంప కేంద్రం బంగ్లాదేశ్‌లోని నేలలోని 10 కిలో మీటర్ల లోతులో ఉన్నట్లు కూడా తెలిపింది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని పలు జిల్లాలపై కేంద్రంగా ఉన్న ఒకటే సమయంలో అకస్మాత్ ప్రకంపనలు జరుగడంతో కొంతమంది చిన్నబావులైన పరోక్ష గాయాలతో ఆసుపత్రులను చేరుకున్నారు. అధికారికంగా ఇంకా తీవ్రమైన ఆర్తిక నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ భూకంపానికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారి ప్రజల్లో మరింత ఆందోళనను పెంచుతున్నాయి. సంబంధిత అధికారాలు భూకంప లక్షణాలు, భవిష్యత్ రిక్చర్స్ ప్రభావాల పట్ల ప్రజలను జాగ్రత్తగా ఉండమని సూచించాయి. ఇంకా ప్రాదేశిక పరిస్థితి, నష్టాల పూర్తి వివరాలు సేకరించబడనున్నాయి.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలపై పార్టీలకు అతీతంగా న్యాయం చేయాలి



**గజ్వేల్ ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు పార్టీలకు అతీతంగా అండగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని కోరుతూ, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులకు ఇంటి పన్ను గత ఆరు సంవత్సరాల నుండి కట్టవలసిందిగా మున్సిపల్ అధికారులు వత్తిడి తెస్తున్నారు అని గత ఆరు సంవత్సరాల క్రితం గజ్వేల్ వచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులకు మున్సిపల్ ద్వారా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు వారికి అందలేదని, అలాంటిది వారికి ఇంటి పన్ను కట్టాలని అడగడం భావ్యం కాదని 2026 జనవరి నుండి మున్సిపల్ లో విలీనమైనట్టు వచ్చిన జీవో ప్రకారం కనీసం అక్కడి నుండి అయినా ఇంటి పన్ను తీసుకోవాలని లేదా మానవతా దృక్పథంతో, వచ్చే పది సంవత్సరాల వరకు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు ఇంటి పన్ను తీసుకోకుండా సహకరించాలని, ఇంటిని ఊరును వ్యవసాయ భూమిని వదులుకొని ఇక్కడికి వచ్చారని, వారి త్యాగం ద్వారానే బృహత్తర కాళేశ్వరం మల్లన్న సాగర్ కొండపోచమ్మ నిర్మాణం జరిగి ఇక్కడ రైతులు సుభిక్షంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ ప్రజలు, ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం..

**–సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్) ఆధ్వర్యంలో గొల్లపల్లిలో మందుల పంపిణీ...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్) ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి



మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారుల బృందం పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో EO DLDA శ్రీదేవి,పశువైద్య అధికారులు ఇందిరా,పూర్ణచంద్రిక,ఉప సర్పంచ్ ఓరుపుల లక్ష్మన్,వార్డు సభ్యులు పత్రీ అంజయ్య, దాసరి ఎల్లయ్య, రడం నాగయ్య,సూపర్వైజర్ రాములు,గోపాల మిత్ర సభ్యులు రంజాన్,రాజయ్య,ఏసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సర్పంచ్‌కు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్..

**–ప్రతి నెల 10 కేజీల పంపిణీకి శ్రీకారం...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామంలో సర్పంచ్ బెంద్రం శంకరమ్మ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10



కేజీల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన 10 హామీలలో భాగంగా "మొదట పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కాలనీలలో ముళ్లపొదలు తొలగించడం,చెత్త చెదారం శుభ్రపరచడం,మురుగు కాలువలు శుభ్రం చేయడం,రోడ్ల విస్తరణ వంటి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు". "రెండో హామీగా గ్రామంలోని పేదలకు ప్రతి నెల 10 కిలోల 'జై శ్రీరామ్' బియ్యం ఐదేళ్ల పాటు అందజేస్తామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతానని స్పష్టం చేశారు". బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి..



**–మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సాదుల్ డిమాండ్...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభమైన వివేకానంద చౌరస్తా నుంచి వంతడుపుల బైపాస్ వరకు రోడ్డు విస్తరణ పనులు కొన్ని నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సాదుల్ విమర్శించారు. కాంట్రాక్టర్ తనకు నచ్చినప్పుడు మాత్రమే పనులు చేపట్టి, రోడ్డుపై ఇసుక,కంకర వంటి నిర్మాణ సామగ్రిని అలాగే వదిలేయడంతో ఒక వైపు రహదారి పూర్తిగా బ్లాక్ అవుతోందన్నారు. దీంతో వాహనాలు ఒకే వైపు ఎదురెదురుగా వెళ్లాల్సి వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. కరీంనగర్ నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు,ఇతర భారీ వాహనాలు మూలమలుపుల వద్ద తిరగడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఈ మార్గం ద్వారా వివిధ శాఖల అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులు,బ్యాంకు సిబ్బంది రాకపోకలు సాగిస్తుంటారని,నిత్యం రద్దీగా ఉండే సిరిసిల్ల జిల్లా కేంద్రం,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఆశ్చర్యకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేసి మండల ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని సాదుల్ కోరారు.

## అప్రమత్తతే ప్రాణరక్షణ

**–ఎస్సై ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్'అవగాహన కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి);**అప్రమత్తంగా ఉంటేనే ప్రాణాలను కాపాడుకోవచ్చని




ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం అవసరం గురించి వివరించారు. అధిక వేగం,నిర్లక్ష్య డ్రైవింగ్,మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో వీరభద్ర స్వామి రథోత్సవం

**–తరలి వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు భక్తజనం...**
**–భక్తుల జన సందోహం మధ్య ముందుకు సాగిన రథోత్సవం...**
**–ఘనంగా ముగిసిన వీరభద్ర స్వామి జాతర ఉత్సవాలు....**

**రాయపోల్ ఫిబ్రవరి 27( మన వార్త):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లిలో రెండు రోజులపాటు జరిగిన వీరభద్రస్వామి కల్యాణోత్సవాలు ముగిశాయి. గురువారం రాత్రి స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం ఉదయం భక్తులు అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు అగ్నిగుండాలను తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఆలయం నుంచి రథోత్సవం గ్రామంలోని ప్రధాన విధుల్లో వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బ్యాండ్ మేళాలు. భక్తుల కోలాటాలు. మహిళల కోలాటాలు. యువకుల నృత్యాల మధ్య రథోత్సవని వైభవంగా నిర్వహించారు. ఇంటింటికి మంగళ హారతులు ఇచ్చి స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. వడ్డేపల్లి పరిసర గ్రామాల నుంచి రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల జాతరలో గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా రాయపోల్ ఎస్సై మానస. ఏఎస్ఐ దేవయ్య పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నిబంధనలు పట్టించుకోని బస్సులు




**– ఆపోజిట్ రూట్‌లో బస్సుల ప్రయాణం.....!**
**–ప్రమాదాలకు వేదికగా మారుతున్న ఎల్కతుర్తి బస్టాండ్.....**

**ఎల్కతుర్తి :**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆవరణలో ట్రాఫిక్ అవ్యవస్థ రోజురోజుకు పెరుగుతోంది. కరీంనగర్ నుండి ఎల్కతుర్తి బస్టాండ్‌లోకి ప్రవేశించి హనుమకొండ వైపు వెళ్లే క్రమంలో కొన్ని బస్సులు నిర్దేశిత మార్గాన్ని పాటించకుండా ఆపోజిట్ వేలో వెళ్లడం జరుగుతోంది. ఈ విషయంపై బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలుమార్లు తెలియజేసినా, బస్ డ్రైవర్లు అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించడం కొనసాగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న దుకాణదారులు, అలాగే ఆ ప్రాంతంలో రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆపోజిట్ వేలో బస్సులు రావడం వల్ల తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే అవకాశం ఉండడంతో పాటు ప్రమాదాలకు కూడా దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ పరిధిలో సరైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**–దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**

**రాయపోల్ ఫిబ్రవరి 27 మన వార్త:**రాయపోల్ మండలంలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను శుక్రవారం మండలంలోని పర్యటించి పంటలను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డిఅకాల వర్షాలకు పంటలు నష్టపో యిన రైతులను ఆదుకుంటామని



దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయపోల్ మండలకేంద్ర పరిధిలోని ఇటీవలే కురిసిన అకాల వర్షానికి పంట నష్టన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు చేతి కందిన పంట నష్టపోవడం ఎంతో బాధాకరమని, మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, బీర్నీస్ పంటలు దెబ్బతిన్నాయనిదీంతో రైతులకు నష్టం జరిగిందని, రైతులు ఆధైర్య పడవద్దని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ రాయపోల్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పట సుధాకర్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, తిమ్మక్క పల్లి సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి రాయపోల్ మండల సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి,యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్,రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, విజయభాస్కర్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్, యాదవ రెడ్డి, ఉషానగళ్ళ స్వామి, సయ్యద్ నగర్ అప్సర్ ఎలుక కృష్ణ, యూసుఫ్ చిన్న మాసంపల్లి లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింగరావు, ఇప్ప మల్లేష్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "కవిత"పై అక్రమ కేసుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు...



**–కడిగిన ముత్యంలా బయటపడిన జాగృతి చైర్మన్ కవిత....**
**–జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ....**

**గజ్వేల్ ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి** లిక్కర్ కేసులో జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటపడగా, ఆమె పడిన మానసిక క్షోభకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రౌస్ ఎవెన్యూ కోర్టు కవితను నిర్దోషిగా ప్రకటించగా, ఆమెపై సిబిఐ మోపిన అభియోగాలన్నింటిని కొట్టివేసినట్లు తెలిపారు. సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఇచ్చిన తీర్పుతో ప్రజలకు చట్టాలు, కోర్టులపై మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. కవితకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో ఎలాంటి సాక్షాదారాలు లేకుండా సిబిఐ అక్రమంగా లిక్కర్ కేసు నమోదు చేసినట్లు అర్థమవుతుందని విమర్శించారు. సిబిఐ వంటి రాజ్యాంగ సంస్థ వత్తడిలతో కవితపై అక్రమంగా కేసు పెట్టి జైలు పాలు చేయడం సిగ్గుచేటు కాగా, ఇందులో ఉన్న సూత్రధారులు, పాత్రధారులకు తగిన బుద్ధి చెప్తామని చెప్పారు. రాష్ట్రంలో జాగృతి మరింత ఉత్సాహంతో పనిచేయనుండగా, బీసీల హక్కుల సాధన, 42 శాతం రిజర్వేషన్ తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేస్తామని వివరించారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ..




**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి):**అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన విద్య అందిస్తున్నట్లు రహీంఖాన్‌పేట సర్పంచ్ కముటం లావణ్య,ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ తెలిపారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు,బాలింతలు,మూడేళ్లలోపు చిన్నారులకు సమతుల ఆహారం అందించి వారి ఆరోగ్యాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ కముటం లావణ్య,ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ, పంచాయతీ కార్యదర్శి పులి సంధ్యలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు దర్శనాల స్వప్న,గుంటి ఐలవ్వ,ఏఎన్ఎం స్వరూప,ఆశ కార్యకర్త ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి స్కూల్ లో ఘనంగా వన్ లేర్న్ డే,నేషనల్ సైన్స్ డే..



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలం ఇల్లంతకుంట శ్రీ వాణి హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా వన్ లేర్న్ డే,నేషనల్ సైన్స్ డే నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో పిల్లలు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది.ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో దాగి ఉన్నా ప్రతిభ, సృజనాత్మకత విలువలతో కూడిన విద్యా అందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణగోని శ్రీకాంత్,ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,శిల్ప,తిరుమల,లావణ్య,రాజు,రేణుక,అనిత,మౌనిక,స్వర్ణ,సుష్మ,రేష్మ,బాబు,శ్రీనివాస్ పిల్లలు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27** హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి శుక్రవారం రోజు ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి పథకాలు పారదర్శకంగా పేదలకు చేరేలా , అర్హులైన వారికి లబ్ధి జరిగేలా పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. బృహత్తర బాధ్యతగా భావించి పేదల సంక్షేమం కోసం కృషి చేయాలని మంత్రి నూతన కలెక్టర్ అనురాగ్ జయంతికి సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు



**–జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27** శుక్రవారం రోజు మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా , పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను , సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం , హాల్ టికెట్ల తనిఖీ , బందో బస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవములలో శుక్రవారం రోజు ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాదనల అనంతరము మహా పూర్ణాహుతి , చక్ర తీర్థము కార్యక్రమములను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రాను సారముగా ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అనార్చకులు , యజ్ఞా చార్యులు , వేదపండితులు , అర్చక బృందం పారాయ ణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కలెక్టర్ ఎమ్. హనుమంతరావు డైరెక్టరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ , కార్య నిర్వహణాధికారి జె.భవానీ శంకర్ , ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహా మూర్తి , ఉప కార్య నిర్వహణాధికారి , సహాయ కార్య నిర్వహణాధికారులు , పర్యవేక్షకులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించు కోవడం జరిగింది.శ్రీ పుష్ప యాగము ప్రత్యేకత...బ్రహ్మోత్సవములో తెలిసి తెలియక జరిగిన సర్వవిధ దోషములను తొలగించుటకు గాను ప్రాయశ్చిత్తముగా ఈ పుష్పయాగము నిర్వహించ నున్నారు. పుష్పము పరిమళము రెండును భగవంతుని స్వరూపమని వాటిని భక్తిపూర్వకంగా భగవంతునికి సమర్పించిన జన్మరాహిత్యం కలుగునని కపింజల సంహిత తెలియ జేయుచున్నది. ఉత్సవాల దేవుడికి నిర్వహించబడు శ్రీ పుష్పయాగ మహోత్సవ మునకు దేవకోటి విచ్చేసి వీక్షించి అనుగ్రహం పొందుట పురాణ ప్రసిద్ధము.దేవతోద్వాసన విశిష్టత...బ్రహ్మోత్సవములకు ఆహ్వానించబడిన దేవతలకు మహాపూర్ణాహుతితో హవిస్సులు అందజేసి వారికి ప్రీతికరములైన రాగములతో మేళతాళముల మధ్య వారి స్వస్థలములకు పంపి ప్రక్రియనే దేవతోద్వాసన , ఈ వేడుక ద్వారా ఆనంద భరితులైన ముక్కోటి దేవతలు సువృష్టిని శాంతిని చేకూర్చగలరని పురాణోక్తి.దోపు ఉత్సవము ప్రత్యేకత...భగవత్ సేవ కన్నా భాగవత తదియారాధన మిన్న అని తలచిన తిరుమంగైయాళ్వార్ అను పరమ భక్తుడు తన సర్వస్వమును రాజ్యమును వెచ్చించి తదియారాధన నిర్వహించిరి. సంపద సరిపడక సర్వాలంకార భూషితురాలైన అమ్మవారి ఆభరణములు దొంగి లించుటకు ప్రయత్నించి అమ్మవారి పాదమెట్టెలను నోటితో స్పృశించగా జ్ఞానము కలిగి భగవత్ భక్తిలో కడతేరిన వృత్తాంతం ఈ దోపు ఉత్సవంలో వివరించనున్న ఆలయ ప్రధాన అర్చకులు ప్రధాన అర్చకులు ఆలయ అధికారులు.

## వివేకానంద విద్యాలయంలో ఘనంగా సైన్స్ డే...



**రామాయంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని స్థానిక వివేకానంద విద్యాలయం శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం సంబరాల వేదికగా మారింది.పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సైన్స్ ఫెయిర్ డే' విద్యార్థుల మేధస్సుకు నిలువుటద్దం పట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, రామాయంపేట ఎఫ్.ఆర్.ఓ విద్యాసాగర్, డిప్యూటీ ఎఫ్.ఆర్.ఓ శ్రీనివాస్ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల నమూనాలు, వైజ్ఞానిక పరికరాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాము తయారు చేసిన పరికరాలు పనిచేసే విధానాన్ని, వాటి వెనుక ఉన్న శాస్త్రీయతను విద్యార్థులు అతిథులకు మరియు తల్లిదండ్రులకు అనర్గళంగా వివరించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి, ఆధునిక సాంకేతికతపై విద్యార్థుల నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ కుమార్ మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు ఈ సైన్స్ ఫెయిర్ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై పిల్లల విజ్ఞానాన్ని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ పురోగతి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 27**శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ పురోగతి సాధ్యమని, ప్రశ్నించే మనసే ప్రగతికి తొలి మెట్టు అని సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన 'శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన□2026' కార్యక్రమాన్ని MEO పి. రాములు, పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా MEO పి. రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో సమస్యలను శాస్త్రీయంగా విశ్లేషించి పరిష్కార మార్గాలు కనుగొనగల సామర్థ్యం యువతలో పెంపొందాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభ, సృజనాత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు. ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య గారు మాట్లాడుతూ అన్వేషణా స్ఫూర్తి విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని, విజ్ఞాన శాస్త్రం వ్యక్తిగత వికాసానికి మాత్రమే కాకుండ సమాజ శ్రేయస్సుకు కూడా పునాది అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభ, సృజనాత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, పునరుత్పాదక శక్తి నమూనాలు, వ్యవసాయ ఆధారిత సాధనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఆవిష్కరణలు మరియు జ్ఞాన ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చరఖాను తిప్పి నూలు వడికిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27** స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమంలో భాగంగా దేశీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నూలు రాట్నం చరఖాను వడికిన స్ఫూర్తిని నేటి తరానికి చేర వేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కొన సాగిస్తోంది. ఈ నేపథ్యంలో వికారాబాద్ లో కొనసాగు తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల సమావేశం ఏడవ రోజుకు చేరుకుంది. శుక్రవారం రోజు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా సహచర డీసీసీ అధ్యక్షులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చరఖాను తిప్పి పత్తి నుండి దారం తయారు చేస్తూ స్వదేశీ భావాన్ని ప్రతి బింబించారు. అదేవిధంగా స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను చీపురు పట్టి ఊడ్చి శుభ్రం చేశారు. "మన పనులు మనమే చేసుకోవాలి" అనే సందేశంతో భోజనం అనంతరం తిన్న ప్లేట్లను స్వయంగా కడిగి ఆదర్శంగా నిలిచారు. నేతన్నలపై తనకున్న అభిమానాన్ని ఈ చర్యల ద్వారా బీర్ల అయిలయ్య చాటుకున్నారు. నియోజకవర్గంలోని నేతన్నల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతంలో ప్రజలు కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రామాయంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా...



**రామాయంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మున్సిపల్ పాలకవర్గం పని చేస్తుందని ఎమ్మెల్యే రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు, ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువల నిర్మాణం లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు, ప్రత్యేక నిపుణుల బృందంతో కలిసి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ పట్టణంలో పర్యటించారు, ప్రధాన రహదారి మెదక్ చౌరస్తా నుండి ఎస్సీ కాలనీ వరకు ఉన్నటువంటి సమస్యలను వారు పరిశీలించారు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన 11, 12 వార్డులలో లోతట్టు ప్రాంతాల ప్రజల యొక్క సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు, డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టేందుకు నిపుణుల బృందం సర్వే నిర్వహిస్తున్నారు, క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం పాలకవర్గ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, హైదరాబాదు నుండి వచ్చిన ప్రత్యేక నిపుణుల బృందానికి రామాయంపేట చెందిన పాలకవర్గ సభ్యులు సమస్యలను వివరించారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రణాళికలు తయారు చేస్తామని త్వరలో పనులు చేపట్టి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావుల సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు తో పాటు వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రవి నాయక్, ప్రవీణ్, బైరం స్వప్న కుమార్, డాకి శ్యామల స్వామి, చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా బుర్ర సూర్య గౌడ్ నియామకం..



**–సర్దార్ పాపన్న ఆశయాల సాధనకై కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల గౌడ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆరేపల్లి గ్రామానికి చెందిన బుర్ర సూర్య గౌడ్‌ను నియమించారు.ఈ మేరకు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బుర్ర సూర్య గౌడ్ మాట్లాడుతూ గౌడ బిడ్డల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, వారి హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.అదేవిధంగా సర్దార్ పాపన్న ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొత్తూరు గ్రామ అధ్యక్షుడు బండారి మహేష్ గౌడ్,నాయకులు అనిల్ గౌడ్,ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి:27 (మన వార్తా ప్రతినిధి)**డాక్టర్ జి సత్యనారాయణ స్వామి,గోవర్ధనం అభినయ్, ను అభినందించిన జిల్లా ఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా: రెడ్డి పేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి, మరియు తన కుమారుడు గోవర్ధనం అభినయ్, ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు,ఇట్టి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ గీతే మహేష్ బాబాసాహెబ్, చేతుల మీద వైద్య శిబిరాన్ని ప్రారంభించారు,సిరిసిల్ల SDPO DSP నాగేంద్ర చారి, మరియు ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రాహుల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు డ్రైవర్స్ వివిధ వాహనాల ఓనర్స్ అండ్ డ్రైవర్సు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలతో ప్రమాదాలు నివారించుకుందాం




**– ఎస్పీ పరితోష్ పంకజ్ పిలుపుజహీరాబాద్, ఫిబ్రవరి 27 (మన వార్త):** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన ప్రమాదాలను నివారించుకోవచ్చని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచించారు. జహీరాబాద్ డిఎస్పీ సైదా, సిఐ లు శివలింగం, జక్కుల హనుమంతు లతో కలిసి జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి ఆదర్శనగర్, పస్తాపూర్ కూడలి ప్రధాన రోడ్డు పై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను జిల్లా ఎస్పీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎస్వీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కంటి పరీక్ష ఉచిత శిబిరంలో పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ శిబిరం లో ముందుగా పలువురు ప్రముఖులను, అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహన చోదకులు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని, వాహనాల ఇంజన్, బ్రేక్, టైర్లలో గాలి, లైటింగ్ సదుపాయం, తదితర వాహన సక్రమ పరిస్థితులు సరి చూసుకుని వాహనం నడపాలని అన్నారు. గత సంవత్సరం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 450 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్ర పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న డ్రైవర్ లకు ఎస్పీ కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ వెంకటయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి, జహీరాబాద్ డివిజన్ ఎస్ఐ లు, ఏ ఎస్ఐ లు, కానిస్టేబుళ్లు, హోం గార్డులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ రుద్రహోమం...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం అంకురార్పణ చేశారు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ భక్తశీజనేయస్వామి దేవాలయం వద్ద రుద్ర హోమం, విగ్రహాలకు కళావరణం, కలశపూజ, దేవత భావనము, వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, దేవాలయ పునర్నిర్మాణం కోసం శ్రీ మాధవనంద సరస్వతి స్వామి సూచనల మేరకు కార్యక్రమాలను చేపట్టారు, ఈ సందర్భంగా పూజారి సంతోష్ పంతులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయ లోని విగ్రహాలకు కళావరణం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ సూచనల మేరకు కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు భక్తాంజనేయ స్వామి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని దేవాలయ పునర్నిర్మానం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి భూమా గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు వనం నర్సింలు, జాల రవీందర్, సత్యనారాయణ రెడ్డి, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్కు ఘన స్వాగతం పలికిన బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం గౌస్ బాయ్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 27 (మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్కు స్వాగతం పలికిన బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం, గౌస్ బాయ్, బొప్పాపూర్ సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపీడీవో సత్తయ్య, తదితరులు మరియు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి ఘన స్వాగతం పలకడం జరిగింది

## ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేసిన విద్యార్థులు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు, పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ తరగతులలో విద్యాబోధన చేశారు, ప్రధానోపాధ్యాయురాలుగా సంధ్య, మండల విద్యాధికారిగా వంశీ, జిల్లా విద్యాధికారిగా శివ, అడిషనల్ కలెక్టర్ గా వైష్ణవి, జిల్లా కలెక్టర్ గా నవనీత, లు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి ఉపాధ్యాయ వృత్తి ఎంత విశిష్టమైనదో వారికి అర్థమయ్యే విధంగా వివరించారు పదవ తరగతి పరీక్షల గురించి పలు జాగ్రత్తలు సూచించారు, అనంతరం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధక బాధకాల గురించి సూచించారు, ఉపాధ్యాయుల యొక్క విలువలను తెలుసుకున్నామని ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల గదిచాడు ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మి ఇవి అబ్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం



**గజ్వేల్ ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో లక్ష్మి ఇవి అబ్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం నూతనంగా ఏర్పాటు షో రూమును మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరల రేట్లు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఎలక్ట్రిక్ మోటార్ వాహనాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉ ంటాయని అన్నారు. కాలుష్యం నుంచి బయటపడాలం టే ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు దృష్టి పెట్టాలన్నారు అనంతరం షోరూం ప్రొప్రైటర్ ఆంజనేయులు మాట్లాడుతూ గజ్వేల్ లో ప్రారంభించడంశసంతోషంగా ఉందన్నారు దీంతో రానున్న రోజుల్లో ఇంధన ధరలు తగ్గుముఖం పడతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మరో పదేళ్లలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవి వైస్ చైర్మన్ కళ్యాణాకర్ పద్మా బాయ్ నర్సింగ్ రావు వార్డ్ మెంబర్ కప్ప మమత పోచయ్య మౌనగరి రాజు కొల్గూర్ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి బెజగమ సర్పంచ్ గోపాల్ నీరుడు స్వామి సేల్స్ మెన్ నాగులు శ్రీకాంత్ తదితరులు షోరూం పాల్గొన్నారు

## ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలి



**– ఐసీడీఎస్ సూపర్వైజర్: పద్మ...**

**శంకరపట్నం:ఫిబ్రవరి27(మనవార్త ప్రతినిధి)**ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు.శంకరపట్నం మండలం కొత్తగట్టు అంగన్వాడీ కేంద్రలో శుక్రవారం సభ జరిగింది.ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గర్భవతులు దశ నుండే సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు.ఆరు నెలల లోపు పిల్లలందరికీ ఆధార్ కార్డు తీయించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆశ,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## మహా కాల్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను, ప్రారంభించిన గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్




**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :27 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం,రాచర్ల గొల్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాకల్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పెంజర్ల దేవయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ పాశం దేవరెడ్డి, పాటి దేవయ్య,కొండ ఆంజనేయులు గౌడ్, గుర్రాల రాజు రెడ్డి, మా రేపు కిరణ్, మా రేపు విష్ణు, అందే సురేష్, అందే హరీష్, మద్దిలేని శ్రీధర్, తీగల ప్రకాష్ గౌడ్, పొన్నాల వెంకట్ రెడ్డి,ఫిట్నెస్ జిమ్ వ్యవస్థాపకులు చింతల రాహుల్, ఇట్టి జిమ్ సెంటర్ ను ప్రారంభించి యువత ముందుకు వచ్చి ఇలాంటి జిమ్ మండల వ్యాప్తంగా పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఫిట్నెస్ జిమ్ ను ఉపయోగించుకోవాలని మరియు యువత ఎలాంటి జాబ్స్ సాధించాలన్న గాని యువత ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటూ ఇట్లాంటి జిమ్ ను చేస్తే ఆరోగ్యం బాగుంటుందని మరియు యువత ఎలాంటి దురాలవాట్లకు పాల్పడకుండా మంచి చదువును చదువుతూ ఉద్యోగంలో ముందుంటూ ఉత్సాహంగా యువత ఇట్లాంటి జిమ్ చేస్తే ఆరోగ్యంగా చాలా బాగా ఉంటారని చింతల రాహుల్ ఇలా అన్నారు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు మరియు గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మరియు రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ యూత్ సభ్యులకు చింతల రాహుల్, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి...



**–మండల విద్యాధికారి దీప్లా రాథోడ్.....**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** పాఠశాలల బలోపేతా నికి పాఠశాలలో మెరుగైన విద్యాభ్యాసన ప్రక్రియ కోసం ఉ పాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ కోరారు, చిన్న శంకరంపూడి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మండల విద్యాధికారి డీప్ల రాథోడ్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృషి చేయాలని ఆయన సూచించారు పేద బడుగు బలహీన వర్గాల పిల్లల చదువుకునే ప్రభుత్వ పాఠశాలల మనుగడ సాధించాలంటే ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ మందు తరాల వారికి అందించాలంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని దీనికోసం ఉపాధ్యాయ సంఘం నాయకుల పాత్ర కూడా అత్యంత ఆవశ్యకత ఉంటుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి నరేష్, తపస్ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, ఎస్ జీ టి యు అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, టి ఆర్ టి ఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, పి ఎస్ హెచ్ఎం ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య,, శివప్రసాద్, పిఆర్టియు తెలంగాణ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన మొదటి విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులు




**శంకరపట్నం:ఫిబ్రవరి27(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం తాడికల్ రైతు వేదికలో ఈనెల 23 నుండి ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి.మండలంలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వార్డు సభ్యులకు విధులు,బాధ్యతలు,పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను అందించారు.శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులు ఎంపీడీవోను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ గ్రామ సర్పంచ్ సుజాత–తిరుపతి,ట్రైనర్స్,వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కరెంటు వైర్తో తప్పిన ప్రమాదం



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :27 (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఈరోజు సర్వీస్ వైర్ కోతుల వలన పోలు నుండి తెగిపోయి కింద పడడం తో . స్థానికులు వెంటనే అక్కడ ఉన్న ఆకుల సాగర్, సేస్ రిప్రజెంటర్ శాగ లక్ష్మణ్,కు తెలపడంతో వెంటనే సెస్ సిబ్బంది అయినా ఆకుల రమేష్,కి సమాచారం అందించారు వారు వెంటనే స్పందించి సర్వీస్ వైర్ ను బాగు చేయడం జరిగింది అలా చేయకపోయి ఉంటే చాలా పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు అలాగే వెంటనే స్పందించినందుకు సెస్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్



**రాయపోల్ ఫిబ్రవరి 27 మన వార్త:**రాయపోల్ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, రైతులకు భరోసా కల్పించారు. రాయపోల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఆయన, మంగలి వరలక్ష్మి– గోపాల్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొంటూ, రైతులు ఆధైర్యపడవద్దని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నష్టాలను నమోదు చేయించుకోవాలని కోరుతూ, రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తిమ్మక్ పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, అంగన్వాడి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి విద్యాసంస్థలు, మౌలిక వసతులు కీలకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు రేణుక రాజా గౌడ్, ఊషిగారి స్వామి, సత్తు అశోక్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట సుధాకర్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాములు, రాజిరెడ్డి, జాల దుర్గా ప్రసాద్, సత్తుగారి కిష్టారెడ్డి, సత్తుగారి యాదవ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్, ఉషానగళ్ల స్వామి, ఎలుక కృష్ణ, యూసుఫ్, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింగరావు, ఇప్ప మల్లేష్, నర్సింలు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో రౌసు రెవెన్యూ కోర్టు కవితక్కకు క్లీన్ చీట్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :27 (మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవితక్క మీద 2024 మార్చి 15న అక్రమంగా పెట్టిన లిక్కర్ కేసు లో రౌసు రెవెన్యూ కోర్టు క్లీన్ చీట్ ఇచ్చిన సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో శుక్రవారం సాయంత్రం తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో కవితక్క చిత్రపటానికి పాలభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో వరద సతీష్ కుమార్ మాట్లాడుతూ బిజెపి నాయకుల కుట్రలకు చరమగీతం పాడే విధంగా శుక్రవారం రౌస్ రెవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు మోడీ అమిత్ షా బిజెపి నాయకులకు చెంపపెట్టుగా మారిందని తీవ్రంగా విమర్శించారు,కవితక్కను 2024 మార్చి 15వ తారీఖున అక్రమ అరెస్టు చేసి 5 నెలల పాటు తిహార్ జైల్లో పెట్టి కవితక్కను రాజకీయంగా దెబ్బతీసే కుట్ర బిజెపి నాయకులు మోడీ అమిత్ షా చేశారని సిబిఐ ని ఒక పావుగా వాడుకొని,జిల్లా నాయకులు కదిరే భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కవితక్క ఆనాడే చెప్పింది నేను కడిగిన ముత్యం లాగా బయటకు వస్తానని చెప్పి అదేవిధంగా బయటకు వచ్చిందని సత్యమే గెలిచింది న్యాయమే గెలిచింది కవితక్క గెలిచిందన్నారు ఆ భగవంతుడు తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కవితక్క కడిగిన ముత్యం లాగా కేసు నుండి బయట పడిందన్నారు బిజెపి నాయకుల్లారా మోడీ అమిత్షాల్లారా మిమ్మల్ని రాబోయే రోజుల్లో దేశ ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పి మిమ్మల్ని గద్దె దించే వరకు తెలంగాణ సమాజంతో పాటు భారత సమాజం కవితక్కవైపు ఉందన్నారు ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు లింగం లింబాద్రి ,ఒరుసు అశోక్ చెక్కూరి దేవరాజు ,నేదురి దినేష్ కుమార్, చంటి హరీష్ కుమార్ , సంజీవు లు పాల్గొన్నారు

## ఎయిర్టెల్ టవర్ జనవాసాల మధ్య నిర్మించొద్దన్నందుకు గ్రామస్తులపై ఫిర్యాదు




**-గ్రామస్తులను పోలిస్టేషన్కు పిలిపించిన పోలీసులు....**

**ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి :27 (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో ఎయిర్టెల్ టవర్ జనవాసాల మధ్య నిర్మించొద్దన్నందుకు ఎయిర్టెల్ టవర్ నిర్వాహకులు ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు,వారి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, లు అల్మాస్పూర్ గ్రామస్తులను శుక్రవారం స్టేషన్ కు పిలిపించారు, గ్రామస్తులతో పాటు సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్ కుమార్,మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్,వార్డు సభ్యులు సిరిసిల్ల సురేష్,మరికొంత మంది స్టేషన్కు తరలివచ్చారు, జనవాసాల మధ్య టవర్ నిర్మిస్తే తాము తరచూగా అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని ఇప్పటికే తమ గ్రామానికి చెందిన చాలామంది క్యాన్సర్ వ్యాధితో, బ్రెయిన్ ట్యూమర్ , పక్షవాతం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని, ఎయిర్టెల్ టవర్ నిర్మాణం జనవాసాల మధ్య కాకుండా అల్మాస్ పురం గ్రామ శివారులో ఎక్కడైనా నిర్మించాలని వారు సిఐని ఎస్ఐని కోరగా ఎయిర్టెల్ టవర్ నిర్వాహకులు అనుమతులు జిల్లా అధికారుల తో తీసుకున్నందున తాము ఏమీ చేయలేమని చట్టం ప్రకారం వ్యవహరించాలని గ్రామస్తులకు వారు సూచించారు, అల్మాస్ పురం గ్రామం నుండి పోలీస్ స్టేషన్ కు తరలివచ్చిన మహిళలు గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తాము టవర్ నిర్మాణం వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నందున జిల్లా కలెక్టర్ కు విన్నవించుకుంటామని టవర్ నిర్మాణం జనవాసాల మధ్య వద్దే వద్దు వద్దే వద్దు అని నినాదించారు,

## గడ్కోలు గ్రామంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు



**-సిరికొండ మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై. జె. రామక్రిష్ణ ....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 27** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న ఒక జెసిబి మరియు ఒక ట్రాక్టర్ను పట్టుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. వాహనాలను సీజ్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించబడినవి.సిరికొండ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా వాగులు మరియు ఇతర ప్రదేశాలలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడం చట్ట విరుద్ధం. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును అని సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్సై జె.రామకృష్ణ అన్నారు.

## జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు ఆలైవ్ ఆరైవ్ కార్యక్రమం

**-కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి....**

**కల్వకుర్తి. ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు ఆలైవ్ ఆరైవ్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి డి.ఎస్.పి ఎస్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో లో మోటారు వాహనాల డ్రైవర్లకు లయన్స్ క్లబ్ వారి తరఫున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా




కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాహనం నడుపుతున్నప్పుడు కంటి చూపు చాలా ముఖ్యం, కంటి చూపు బాగా లేకపోతే, రోడ్డుపై ఉన్న అన్ని విషయాలను స్పష్టంగా చూడలేరు, ప్రమాదాలకు దారితీయవచ్చు అని చెప్పారు. కంటి చూపు బాగా ఉంటే, రోడ్డుపై ఉన్న అన్ని విషయాలను వాహనాలు, పెడెస్ట్రియన్లు, సిగ్నల్స్ స్పష్టంగా చూడగలరు ప్రమాదాలనుతగ్గిస్తుంది,సురక్షితంగా నడపవచ్చు అని అన్నారు.కంటి చూపు సరిగా లేకపోతే, అకస్మాత్తుగా ఏదైనా వస్తే దానిని గుర్తించలేరు ప్రమాదాలకు దారితీయవచ్చు అనిచెప్పారు.వాహనదారులు వృత్తి రీత్యా రాత్రి సమయంలో కూడా వాహనాలనునడుపుతారు.రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతి కిరణాలతో ఎదురుగా వచ్చే వాహనాలనుగుర్తించలేరు.దీనితోప్రమాదాలుజరుగుతాయని చెప్పారు. కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు.కంటి చూపు సక్రమంగా ఉంటేనే ప్రమాదాలు జరగకుండా వాహనాలు సరిగా నడపగలరు,జాగ్రత్తగా వాహనాలు నడి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని సూచించారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంతో పాటు కంటి చూపును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని, స్పష్టమైన చూపు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే ఈ శిబిరం ఉద్దేశమని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని పరిసర ప్రాంతాల్లోని ఆటో, లారీ, బస్సు మరియు ఇతర వాహన డ్రైవర్లందరూ దాదాపు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారికి కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ ఎస్సై కురుమూర్తి. చారకొండ ఎస్సై వీరబాబు.సహా వివిధ మండలాల సి.ఐలు. ఎస్.ఐ.లు. పోలీస్ సిబ్బంది.వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతం...

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో రెండవ ఈవెంట్ లో భాగంగా అంగన్వాడి టీచర్ స్వప్న ఆధ్వర్యంలో నాలుగో శుక్రవారం పురస్కరించుకొని గర్భవతులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ స్వప్న మాట్లాడుతూ రెండవ ఈవెంట్లో భాగంగా గర్భవతులకు సామూహిక శ్రీమంతం నిర్వహించుకోవడం జరిగిందని, అంగన్వాడి కేంద్రం ద్వారా అందజేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వప్న తో పాటు ఉపాధ్యాయురాలు తోటవ్వ, విఓ లీడర్ శ్యామల, అంగన్వాడి ఆయా స్వరూప, గర్భవతులు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతం...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో రెండవ ఈవెంట్ లో భాగంగా అంగన్వాడి టీచర్ స్వప్న ఆధ్వర్యంలో నాలుగో శుక్రవారం పురస్కరించుకొని గర్భవతులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ స్వప్న మాట్లాడుతూ రెండవ ఈవెంట్లో భాగంగా గర్భవతులకు సామూహిక శ్రీమంతం నిర్వహించుకోవడం జరిగిందని, అంగన్వాడి కేంద్రం ద్వారా అందజేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వప్న తో పాటు ఉపాధ్యాయురాలు తోటవ్వ, విఓ లీడర్ శ్యామల, అంగన్వాడి ఆయా స్వరూప, గర్భవతులు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు పెద్దవాల్గోట్ గ్రామం ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్) ఫిబ్రవరి 27** సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామం ఎస్సీ కాలనీలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్ పనులను ప్రారంభించడం జరిగినది.నిర్మించనున్న ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ పనులు గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కారోబారి రాజు, సర్పంచ్ వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాము, కిషన్, కేటి అధ్యక్షులు నర్సారెడ్డి, జె. నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుమన్న సురేందర్, గంగారెడ్డి, కిషు, రాజేందర్, పునాస తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నీల నాగరాజు ఎన్నిక



**కరీంనగర్,ఫిబ్రవరి 27 ( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల నాగరాజు ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర పరిధిలోగల అన్ని జిల్లా లో మండలాలలో వారం రోజుల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల యొక్క హామీలు అమలు జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కి తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు అని తెలిపారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా చిత్ర మిశ్రా బాధ్యతలు..



**కరీంనగర్,ఫిబ్రవరి27( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్ర మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్ర మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ ,పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఘన సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి):**ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లను ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మొలుగురి ప్రశాంత్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద్) తో పాటు ఆర్యవైశ్య కౌన్సిలర్లుగా ఎన్నికైన 25వ వార్డు కౌన్సిలర్ బచ్చు మాధవి శివశంకర్,30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు మరియు ఇతర వార్డు కౌన్సిలర్లను జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలు, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని, పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువకులు,పెద్దలు, వ్యాపారులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పిలుపుతో పారా అథ్లెట్లకు అండగా తుంగతుర్తి రవి

**-ఆర్ వి ఫౌండేషన్ ద్వారా రూ. 60 వేల ఆర్థిక సాయం అందజేత...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 27, మనవార్త.**సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.




క్యూన్యూస్ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇచ్చిన పిలుపునకు తక్షణమే స్పందించిన ఆయన, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పారా అథ్లెట్లకు 60 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, ఆ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. శారీరక వైకల్యాన్ని అధిగమించి, క్రీడల్లో రాణించాలనే పట్టుదలతో ఉన్న పారా అథ్లెట్లు మనందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తీన్మార్ మల్లన్న పారా అథ్లెట్ల కష్టాలను సమాజం దృష్టికి తీసుకురావడం అభినందనీయమని, వారి పిలుపు మేరకు బాధ్యత గల పౌరుడిగా తాను ఈ చిన్న సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్ వి ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి.క్రీడాకారులు ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనకబడకూడదనే ఉద్దేశంతో ఈ సాయం.భవిష్యత్తులో కూడా అర్హులైన క్రీడాకారులకు, పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా.ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ ప్రతినిధులు, ఆర్ వి ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్డి) ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**-హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణం ఆబాది జమ్మికుంటలో మాదిగ హక్కుల దండోరా ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం హెచ్ డి నాయకులు హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, మాదిగల ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక హక్కుల సాధన కోసం ,దండోరా ఉద్యమం నిరంతరం పోరాట పతం పోరాటపదంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో స్పష్టమైన పోరాటం చేసి వాటిని సాధించుకోవడం జరిగిందని మాదిగల హక్కులకు ఎక్కడ నష్టం జరిగిన వివిధ రకాల పద్ధతులలో మాదిగ హక్కుల దండోరా తన గళాన్ని గట్టిగా వినిపిస్తూ వస్తుందన్నారు మాదిగల సంక్షేమం సామాజిక న్యాయం సమాన అవకాశాలు సాధన వంటి అంశాలపై ఉద్యమం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఉద్యమ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహిస్తూ హక్కుల సాధన దిశగా పోరాటాన్ని బలోపేతం చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు . ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, దొడ్డే దిలీప్, దొడ్డే అరుణ్ కుమార్, శనిగరపు అజయ్ కుమార్, అభిరామ్, వీరెల్లి శ్రీమాన్ ,నరేష్, వీరల్లి సమ్మయ్య, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులతో ఐక్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందు

**-కాంగ్రెస్ నాయకురాలు అర్చన నరేష్...**

**వేములవాడ, ఫిబ్రవరి 27 (మన వార్త )**ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని వేముల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు సరిపెల్లి అర్చన- నరేష్ పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని విద్యానగర్ లోని మొయిన్ మసీదులో పవిత్ర రంజాన్ ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లింలకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ లు పాల్గొని ప్రత్యేక ప్రార్థన (దువ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాహ్ దయ అందరిపై ఉండాలని ప్రార్థన చేసినట్లు వారు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సహోదరులు కఠోర ఉపవాసాలతో పాటు భక్తిశ్రద్ధలతో ఉండటం విశేషమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో తాము పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే మార్చి 21న జరిగే రంజాన్ పండుగను ముస్లింలు కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని కోరారు. వారందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ లకు,సాయిని దేవయ్యకు మైనార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మౌలాలు, ముస్లింలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సరస్వతీ శిశు మందిర్ నూతన భవన నిర్మాణం కోసం భూమి పూజా..



**జమ్మికుంట, ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియశీ నూతన భవన నిర్మాణం కొరకు పురోహితులు ఎలుపాక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ ములుగు ప్రశాంత్ (దిలీప్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి జావేద్ మరియు కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, దిడ్డి కోమల ( రాము) ఒగ్గు రమేష్, కొలుగూరి సురేష్,చింతల శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, రాజు, గుర్రం కావ్య , పరశురాములు, శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమౌళి , ప్రముఖ నేత్రవైద్య నిపులు డాక్టర్ చిట్టీరెడ్డి శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య,పాఠశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు పూజారి సాంబయ్య , సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు పాకాల రవీందర్ రెడ్డి ,కార్యదర్శి దాసరి రవీందర్,మామిడి ఐలయ్య , సభ్యులు బుర్ర శివయ్య ,శ్రీమన్నారాయణ, కేతిపల్లి మాధవ రెడ్డి, దొంతుల రాజకుమార్, రావికంటి నీలకంఠం,గార్రెపల్లి నిరుపమ, పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్, పూర్వ విద్యార్థులు పూర్వాచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆచార్యులు పాల్గొన్నారు. ఈ భూమి పూజా కార్యక్రమం పురోహితులు ఎలుపాక ప్రసాద్ శర్మ గారి ఆధ్వర్యంలో జరిగింది.

## కుట్రలు పటాపంచలు-కడిగిన ముత్యంలా కవితక్క

**-కుట్రదారులకు చెంపదెబ్బ కొట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం...**

**-తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు గౌరిగే నర్సింహా కురుమ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 27, మనవార్త.** జాగృతి రాష్ట నాయకులు గౌరిగే నర్సింహా కురుమ మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే శుక్రవారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరమైన విషయం సిపిఐ పెట్టిన లిక్కర్ కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని వారు అన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత అక్క తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయస్థానంలో చెంప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు. రాజకీయంగా సహకరించని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి పార్టీకి బుద్ధి చెబుతారని గౌరిగే నర్సింహా కురుమ అన్నారు.




## కుక్క కాటు నిర్లక్ష్యం చేస్తే ప్రాణహాని



**డెస్క్,** పెంపుడు జంతువుల్లో కుక్కలను చాలామంది ప్రేమగా పెంచుకుంటారు. అయితే కొన్నిసార్లు అనుకోకుండా కుక్క కాటుకు గురయ్యే ఘటనలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఇటీవలి కాలంలో వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయి. కుక్క కాటు చిన్న గాయం లా కనిపించినా దానిని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధి వచ్చే ప్రమాదం ఉండటంతో వెంటనే సరైన చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. కుక్క కరిచిన వెంటనే భయపడకుండా ముందుగా గాయాన్ని శుభ్రం చేయాలి. సబ్బుతో పాటు శుభ్రమైన ప్రవహించే నీటితో కనీసం పది నుంచి పదిహేను నిమిషాల పాటు గాయాన్ని బాగా కడగాలి. గాయంపై పసుపు, నూనె, మట్టి వంటి పదార్థాలు వేయకూడదు. ఇవి ఇన్ఫెక్షన్ పెరిగే ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రథమ చికిత్స చేసిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలి. గాయం తీవ్రతను బట్టి వైద్యులు రేబిస్ నిరోధక టీకాలు ఇస్తారు. సాధారణంగా నాలుగు నుంచి ఐదు మోతాదుల వరకు టీకాలు అవసరమవుతాయి. అలాగే టెటానస్ టీకా కూడా తప్పనిసరిగా వేయించుకోవాలి. వైద్యుడు సూచించిన మందులను పూర్తి కోర్సుగా వాడాలి. మధ్యలో ఆపివేస్తే ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది. కుక్క కాటు విషయంలో ఆలస్యం ప్రాణహానికీ దారితీసే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కుక్క కాటు తర్వాత ఆహారంలో కూడా జాగ్రత్త అవసరం. తీపి పదార్థాలు, కారంగా లేదా పుల్లగా ఉండే ఆహారాలు గాయానికి చికాకు కలిగించవచ్చు. మద్యం పూర్తిగా మానేయాలి. ఇది రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. గాయం ముఖం లేదా నోటి దగ్గర ఉంటే గట్టిగా నమలాల్సిన ఆహారాలు తీసుకోకూడదు. జ్వరం, గాయం చుట్టూ మంట, అసహజ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. కుక్క కాటు చిన్న విషయం కాదని గుర్తుంచుకుని సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు.

## వెన్నునొప్పి నుంచి గుండె జబ్బుల వరకు ముప్పు



**డెస్క్,** ఆధునిక జీవనశైలిలో ఉద్యోగాలు, గృహపనులు, దూరవాణి వినియోగం, దృశ్యమాధ్యమాల ముందు గడిపే సమయం పెరిగిపోయింది. చాలామంది రోజుకు ఎనిమిది నుంచి తొమ్మిది గంటలకు పైగా కూర్చునే పరిస్థితి ఏర్పడింది. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం శరీర సహజ క్రియలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఈ అలవాటును “నిశ్శబ్ద హంతకుడు”గా పేర్కొంటున్నారు. ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడం వల్ల వెన్నెముక, మెడ, భుజాలపై అధిక ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా దీర్ఘకాలిక వెన్నునొప్పి, కండరాల బిగుతు, డిస్క్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. శారీరక కదలికలు తగ్గిపోవడంతో రక్తప్రసరణ మందగిస్తుంది. శరీరంలో కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. నిరంతరం కూర్చోవడం వల్ల శరీరం ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవచ్చు. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి రెండో రకం మధుమేహం వచ్చే ప్రమాదం ఉంటుంది. కేలరీలు ఖర్చు కాకపోవడం వల్ల ఊబకాయం సమస్య పెరుగుతుంది. అదేవిధంగా శారీరక చలనం లేకపోవడం మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. కాళ్లలో రక్తప్రసరణ సరిగా జరగక వెరికోస్ శిరలు వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఈ సమస్యలను నివారించేందుకు ప్రతి ఇరవై నిమిషాలకు ఒకసారి లేచి నిలబడటం లేదా కొద్దిదూరం నడవడం మంచిది. సరైన భంగిమలో కూర్చోవడం, వెన్నెముకను నిటారుగా ఉంచడం అవసరం. విరామ సమయంలో చేతులు, కాళ్లు, మెడ భాగాలను సాగదీయడం కండరాల బిగుతును తగ్గిస్తుంది. మెట్లు ఎక్కే అలవాటు చేసుకోవడం వంటి చిన్న మార్పులు రోజువారీ శారీరక చలనాన్ని పెంచుతాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కూర్చునే సమయాన్ని తగ్గించి తరచూ కదలికను పెంచడం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆధార్ కార్డు వినియోగదారులకు కేంద్రం కొత్త గుడ్‌న్యూస్




**న్యూఢిల్లీ** భారతదేశంలో నివసించే ప్రతి వ్యక్తికి అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రం ఆధార్ కార్డు. ఇది లేనివారికి ప్రభుత్వ పథకాలు పొందటం, ప్రైవేట్ సేవల నుండి హోటల్ బుకింగ్ల వరకు అన్ని పనులలో ఆటంకం ఏర్పడుతుంది. ప్రభుత్వ, బ్యాంకింగ్, టెలికాం, రియల్ ఎస్టేట్ వంటి విభాగాల్లో ఆధార్ ఆధారిత ధృవీకరణ తప్పనిసరిగా అవసరం. అందుకే యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా నిరంతరం ఆధార్ సేవలను మరింత సులభతరం చేసేందుకు కొత్త సౌకర్యాలను ప్రజలకు అందిస్తోంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఉన్న ఆధార్ సేవా కేంద్రాలను గుర్తించడం కొంచెం కష్టంగా ఉండేది. కొంతమంది కేంద్రాల యజమానులు గూగుల్ మ్యాప్స్‌లో వివరాలను సరిగా నమోదు చేయకపోవడం, మరికొందరు తప్పుగా వివరాలను అందించడం వలన ప్రజలకు స్థానాన్ని కనుగొనడం సవాలు అయింది. దీనిని పరిష్కరించడానికి ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చింది. ఈ భాగస్వామ్యం ద్వారా దేశంలోని ప్రతీ వెరిఫైడ్ ఆధార్ సేవా కేంద్రాన్ని గూగుల్ మ్యాప్స్‌లో నమోదు చేస్తారు. ఈ కొత్త సౌకర్యంలో కేవలం కేంద్రాల స్థానమే కాకుండా, అందించే సేవల వివరాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఉదాహరణకు, పిల్లల ఆధార్, పెద్దల ఆధార్, మొబైల్ నంబర్ అప్‌డేట్, చిరునామా అప్‌డేట్ వంటి సేవలు అందిస్తున్నారా అనే వివరాలు రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చు. అలాగే, కేంద్రాల పని సమయాలు, పార్కింగ్ సౌకర్యాలు, దివ్యాంగులకు వీల్‌చైర్లు వంటి సదుపాయాల వివరాలు కూడా వినియోగదారులకు చూపబడతాయి. తదుపరి విధంగా, గూగుల్ మ్యాప్స్ ద్వారా కేంద్రానికి ముందుగానే అపాయింట్మెంట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కూడా ఇస్తుంది. దీనివల్ల ఇంటి వద్ద నుండే అపాయింట్‌మెంట్ తీసుకుని, క్యూలలో నిలవకుండానే కేంద్రానికి వెళ్లి సేవలను పొందవచ్చు. ఇది సాధారణ ప్రజలకు, ప్రత్యేకంగా వృత్తిపరంగా లేదా తూర్పు ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభతరం చేసే కీలక పరిష్కారం అవుతుంది. ఇలాంటి సాంకేతికత ఆధార్ సేవల నాణ్యతను పెంచేలా, ప్రభుత్వ, ప్రైవేట్ వ్యవహారాల్లో తక్షణ ధృవీకరణను సులభతరం చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తుంది. ఈ మార్పుతో దేశవ్యాప్తంగా ఆధార్ వినియోగదారుల జీవితాలను మరింత సులభతరం చేస్తోంది, అలాగే సేవా కేంద్రాల పనితీరు, పారదర్శకత, ప్రామాణికతను కూడా పెంచుతోంది.

# బంగారం ధరలకు యూటర్న్ మళ్లీ పెరుగుదల



**హైదరాబాద్** బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుదల దిశగా పయనించాయి. ఒక రోజు స్వల్పంగా దిగివచ్చిన పసిడి ధరలు, ఈరోజు వ్యాపారం ప్రారంభమైన వెంటనే మళ్లీ ఎగబాకాయి. నగర బులియన్ మార్కెట్‌లో ఉదయం పదిగంటల సమయానికి ఇరవై నాలుగు క్యారెట్ల పది గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 1,61,570కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ. 550 మేర పెరుగుదల నమోదైంది. ఇరవై రెండు క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా రూ. 500 మేర పెరిగి రూ. 1,48,100 వద్ద కొనసాగుతోంది. పసిడి ధరల పెరుగుదలతో పాటు వెండి ధరలు కూడా స్థిరంగా ఉన్నప్పటికీ, కొంత ప్రాంతాల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నగరంలో కిలో వెండి ధర రూ. 2.95 లక్షల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ పరిస్థితులు, రూపాయి మారకం విలువ, పెట్టుబడిదారుల కొనుగోలు ధోరణి వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి నెలకొన్నప్పుడల్లా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తిగా భావించే బంగారం వైపు మళ్లడం సహజమని వారు వివరిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ పసిడి ధరలు పెరుగుదల బాటలోనే ఉన్నాయి. చెన్నైలో ఇరవై నాలుగు క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,62,550గా ఉండగా, ముంబైలో రూ. 1,61,570గా కొనసాగుతోంది. ఢిల్లీలో రూ. 1,61,720గా ఉండగా, కోల్‌కతా మరియు బెంగళూరు నగరాల్లో కూడా రూ. 1,61,570గా నమోదైంది. ఇరవై రెండు క్యారెట్ల బంగారం విషయానికి వస్తే చెన్నైలో పది గ్రాములకు రూ. 1,49,000గా ఉంది. ముంబైలో రూ. 1,48,100గా, ఢిల్లీలో రూ. 1,48,825గా కొనసాగుతోంది. వెండి ధరలు ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కిలోకు రూ. 2.85 లక్షలుగా ఉండగా, చెన్నైలో మాత్రం రూ. 2.95 లక్షల వద్ద ఉంది. మొత్తానికి తగ్గుదల సంకేతాలు కనిపించినప్పటికీ, బంగారం ధరలు మళ్లీ పెరుగుదల దిశగా మళ్లినట్లు స్పష్టమవుతోంది. పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్ సమీపిస్తుండటంతో డిమాండ్ పెరగడం కూడా ధరలపై ప్రభావం చూపుతుందని వ్యాపారులు అంటున్నారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పరిస్థితులు ఎలా మారతాయన్నదే పసిడి ధరల దిశను నిర్ణయించనుంది.

# ఈబేలో మళ్లీ ఉద్యోగాల కోత




**ముంబై** ప్రపంచ ప్రఖ్యాత వాణిజ్య వేదిక మరోసారి ఉద్యోగాల కోతలను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు ఎనిమిది వందల మంది సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ వెల్లడించింది. వ్యూహాత్మక ప్రాధాన్యాలకు అనుగుణంగా సంస్థ నిర్మాణంలో మార్పులు చేపడుతున్నామని, భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా వనరులను పునర్వ్యవస్థీకరిస్తున్నామని సంస్థ ప్రకటనలో తెలిపింది. ఈ తొలగింపులు ఏకైక విభాగానికి మాత్రమే పరిమితం కాకుండా, పలు శాఖల్లో అమలుకానున్నాయని స్పష్టం చేసింది. వ్యాపార లక్ష్యాలను సాధించేందుకు సిబ్బంది బలం సరిపోల్చుకోవడం అవసరమని సంస్థ అభిప్రాయపడింది. ఇప్పటికే గతంలో కూడా ఉద్యోగాల కోతలు చేపట్టిన ఈ సంస్థ, వ్యయ నియంత్రణతో పాటు సాంకేతిక మార్పులకు అనుగుణంగా ముందుకు సాగుతోంది. ఇటీవల యువ వినియోగదారులను ఆకర్షించే దిశగా సెకండ్ హ్యాండ్ దుస్తుల వేదిక **Depop**ను భారీ మొత్తానికి కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త తరానికి చేరువ కావడం, వినియోగ ధోరణుల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా వ్యాపారాన్ని విస్తరించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సంస్థ అంతర్గత పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈబేలో ప్రపంచవ్యాప్తంగా పన్నెండు వేలకుపైగా సిబ్బంది పనిచేస్తున్నారు. గత ఏడాది కూడా సుమారు వెయ్యి మందిని తొలగించిన విషయం తెలిసిందే. వరుసగా ఉద్యోగాల కోతలు చేపట్టడం సాంకేతిక రంగంలో కొనసాగుతున్న ఒత్తిడిని ప్రతిబింబిస్తోందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాక, కృత్రిమ మేధ ఆధారిత సేవల అభివృద్ధిపై ఈబే దృష్టి కేంద్రీకరించింది. ఈ క్రమంలో **OpenAIÔÃ** పాటు ఇతర మేధా సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంటోంది. వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడం, విక్రేతలకు సులభమైన పరిష్కారాలు అందించడం లక్ష్యంగా కొత్త సాంకేతిక మార్పులు తీసుకొస్తోంది. మరోవైపు వంటి దిగ్గజాల నుంచి ఈబేకు గట్టి పోటీ ఎదురవుతోంది. అలాగే చెందిన కొనుగోలు వేదికలు కూడా వేగంగా ఎదుగుతూ మార్కెట్‌లో తమ స్థానాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ పోటీ పరిస్థితుల్లో సంస్థ వ్యూహాత్మక మార్పులు చేపట్టడం అనివార్యమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో సంస్థ ఆదాయం అంచనాలకు అనుగుణంగా పెరిగినప్పటికీ, వ్యయ నియంత్రణ చర్యలు కొనసాగుతూనే ఉంటాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద సాంకేతిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సంస్థ తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

# పెరగనున్న గ్యాస్ సిలిండర్ల ధరలు!



**న్యూఢిల్లీ** మార్చి 1 నుంచి వంటగ్యాస్ సిలిండర్ల ధరల్లో పెరుగుదల రావడానికి అవకాశం ఉంది. ప్రతి నెల ఒకటో తేదీన దేశంలోని చమురు సంస్థలు గ్యాస్ ధరలను సమీక్షించడం ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్న సందర్భంలో, రూపాయి విలువ తక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ సబ్సిడీ విధానాల్లో మార్పులు చోటుచేసుకుంటే ధరల పెరుగుదల మరింత తీవ్రతకు చేరుతుంది. చమురు విక్రయ సంస్థలు తమ నష్టాలను పూరించుకోవడానికి, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాలను ఎదుర్కోవడానికి ధరలను పెంపు వైపు మొగ్గు చూపుతున్నాయి. సాధారణ గృహాలకు ఈ మార్పులు నేరుగా ఆర్థిక భారం కలిగిస్తాయి. వంట గ్యాస్ ధరలు పెరిగినప్పుడు మధ్యతరగతి మరియు పేద కుటుంబాల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. గృహ అవసరాలు మాత్రమే కాదు, హోటళ్లు, రెస్టారెంట్లలో వాడే కమర్షియల్ సిలిండర్ల ధరలు కూడా పెరగడం వల్ల బయట ఆహారం ఖర్చులు పెరుగుతాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని భరించడంలో ఇబ్బంది పడుతున్న సామాన్యులు, కొత్త ధరల జాబితా విడుదలైన తర్వాతే గ్యాస్ ధరల పెరుగుదల ఎంతవరకు ప్రభావితం చేస్తుందో స్పష్టంగా తెలుసుకుంటారు. ప్రభుత్వం, చమురు సంస్థలు ధరల పెరుగుదలను క్రమంగా అమలు చేయడం ద్వారా వినియోగదారులకు పరిష్కార మార్గాలు అందించాలనే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఉత్పత్తుల ధరల పెరుగుదలను తగిన నియంత్రణల ద్వారా నియంత్రించడం, సామాన్యుల ఆర్థిక భారం తగ్గించడంలో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

## 'ఉస్తాద్ భగత్‌సింగ్'పై భారీ హైప్..




**హైదరాబాద్** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంటుంది. ముఖ్యంగా గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్తో మళ్లీ చేతులు కలపడంతో ఉస్తాద్ భగత్ సింగ్పై ప్రారంభం నుంచే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్చి 26, 2026న ప్రేక్షకుల ముందుకు రానుండగా, విడుదలకు ముందే వ్యాపార పరంగా రికార్డు స్థాయి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పవన్ శైలికి తగ్గ మాస్ అంశాలు, భావోద్వేగ నాటకంతో హరీష్ శంకర్ కథను మలిచినట్లు సమాచారం. సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. గతంలో 'జల్సా', 'అత్తారింటికి దారేది', 'గబ్బర్ సింగ్' వంటి చిత్రాలకు ఆయన అందించిన ఆల్బమ్‌లు విశేష ఆదరణ పొందిన నేపథ్యంలో ఈసారి కూడా పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రచారంలో భాగంగా విడుదలైన 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాట సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతుండగా, 'దేఖ్‌లేంగే సాలా' పాటకూ మంచి స్పందన లభించింది. ఇంకా రెండు పాటలు విడుదల కావాల్సి ఉండగా, మార్చి రెండో వారంలో ట్రైలర్ విడుదలకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డిజిటల్ హక్కుల విషయంలో ఈ చిత్రం భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రముఖ వేదిక నెట్‌ఫ్లిక్స్ సుమారు రూ. 80 కోట్లకు ఓటీటీ హక్కులను సొంతం చేసుకున్నట్లు ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. పవన్ గత చిత్రం 'ఓజీ'కు ఓటీటీలో మంచి ఆదరణ లభించిన నేపథ్యంలో ఈ ఒప్పందం సులభంగా పూర్తైందని అంటున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. థియేట్రికల్ వ్యాపార పరంగా కూడా చిత్రం మంచి మార్కెట్ సాధిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రాల వారీగా పంపిణీ హక్కులపై చర్చలు కొనసాగుతుండగా, విదేశీ హక్కుల వ్యవహారం కూడా తుదిదశకు చేరుకున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే ఈ స్థాయి హైప్ సృష్టించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం నమోదు చేస్తుందో చూడాల్సి ఉంది.

## రెండు భాగాలుగా రానున్న 'స్వయంభు'

### నిఖిల్ సిద్ధార్థ్ భారీ ప్రణాళికలు




**హైదరాబాద్** యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభుపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం 2026 ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు విశేష స్పందన లభించడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు నిఖిల్ స్వయంగా వెల్లడించడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. కథ విస్తృతి, విజువల్ వైభవం దృష్ట్యా చిత్రాన్ని రెండు భాగాలుగా తీసుకురావాలని చిత్రబృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీరియాడిక్ నేపథ్యంతో యాక్షన్, భావోద్వేగాల సమ్మేళనంగా కథ రూపొందుతున్నట్లు తెలుస్తోంది. భారీ వ్యయంతో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో సినిమా తెరకెక్కుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. 'స్వయంభు'తో పాటు నిఖిల్ చేతిలో మరికొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న కార్తికేయ 3పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే రామ్ వంశీ కృష్ణ తెరకెక్కిస్తున్న ది ఇండియా హౌస్ చిత్రం దేశవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్టులు నిఖిల్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశమున్నట్లు భావిస్తున్నారు. కేవలం వెండితెరపైనే కాకుండా డిజిటల్ వేదికలపై కూడా తన ముద్ర వేయడానికి నిఖిల్ సిద్ధమవుతున్నాడు. త్వరలోనే ఒక వెబ్ సిరీస్‌తో ఓటీటీ ప్రవేశం ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించాడు. విభిన్న కథాంశాలు, కొత్త భావనలతో ముందుకు సాగుతున్న నిఖిల్, తన కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నాడు. రెండు భాగాలుగా రానున్న 'స్వయంభు' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.

## సంజు శాంసన్ కు సునీల్ గవాస్కర్ మద్దతు



**చెన్నై** చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం స్టేడియం వేదికగా జింబాబ్వేపై జరిగిన టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 పోరులో టీమిండియా అద్భుత విజయం సాధించింది. భారత జట్టు 256 పరుగుల భారీ స్కోరు సాధిస్తూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టింది. బ్యాటర్లు సమిష్టిగా రాణించి జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. సంజు శాంసన్ మెరుపులు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ఈ మ్యాచ్‌లో తక్కువ ఇన్నింగ్స్ ఆడినా ప్రభావవంతమైన ప్రదర్శన ఇచ్చాడు. కేవలం 15 బంతుల్లో 24 పరుగులు చేసి స్కోరు వేగాన్ని పెంచాడు. అభిషేక్ శర్మతో కలసి రెండో వికెట్‌కు 48 పరుగుల కీలక భాగస్వామ్యం నిర్మించాడు. అయితే, వేగంగా ఆడే ప్రయత్నంలో ఔటైన సంజు శాంసన్‌కు టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మద్దతుగా నిలిచాడు. గవాస్కర్ మాట్లాడుతూ, "పవర్ ప్లేలో ఫీల్డింగ్ నిబంధనల ప్రయోజనం పొందే క్రమంలోనే సంజు ఔటయ్యాడు. అతన్ని నిందించలేము. ఈ ఇన్నింగ్స్‌లో అతను తన మార్క్ చూపించాడు" అన్నారు. సెమీస్ అవకాశాలపై ప్రభావం ఆదివారం వెస్ట్ ఇండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో వర్షం పడితే ఫలితం నెట్ రన్ రేట్ ఆధారంగా నిర్ణయించబడుతుంది. జింబాబ్వేపై తక్కువ స్కోరు కోసం బౌలర్లు కట్టడి చేయకపోవడం జట్టుకు శాపంగా మారే అవకాశం ఉందని గవాస్కర్ హెచ్చరించారు. అర్ష్‌దీప్ సింగ్ మినహా మిగిలిన బౌలర్ల ప్రదర్శనలోనూ ఆందోళన ఉన్నట్లు ఆయన తెలిపారు.

## అభిషేక్ ఫామ్ అందుకోవడానికి కారణం అదే!



**కోల్‌కతా** టీ20 ప్రపంచ కప్ సూపర్ 8లో భారత జట్టు జింబాబ్వేపై ఘన విజయం సాధిస్తూ క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచింది. 72 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. ఈ విజయంలో క్రీడాకారుల కచ్చిత వ్యూహం, లెఫ్ట్–రైట్ బ్యాటింగ్ కాంబినేషన్, మరియు అభిషేక్ శర్మ ఫామ్ రీబోస్ట్ ప్రధానంగా ప్రభావం చూపాయి. గత నాలుగు ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్–అభిషేక్ శర్మల ఓపెనింగ్ జోడీ విఫలమవడమే టీమిండియాను సమస్యలో పడింది. భారత్ ఈ సమస్యను అధిగమించడానికి సాహసోపేత నిర్ణయం తీసుకుంది. రింకూ సింగ్ స్థానంలో సంజు శాంసన్‌ను ఓపెనింగ్‌కు పంపడం ద్వారా లెఫ్ట్–రైట్ కాంబినేషన్ వ్యూహాన్ని అమలు చేశారు. ఫలితంగా, అభిషేక్ శర్మ 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి 55 పరుగులు సాధించగా, సంజు శాంసన్ 15 బంతుల్లో 24 పరుగులు సాధించి జట్టుకు మంచి ఆరంభాన్ని అందించాడు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం కట్టడంతో జట్టు స్థిరంగా ఉన్నది. ఈ లెఫ్ట్–రైట్ కాంబినేషన్ వ్యూహం, పవర్ ప్లేలో స్పిన్నర్లపై చెక్ పెడుతూ జట్టుకు విజయానికి మార్గం సుగమం చేసింది. ఈ వ్యూహం ఫలితంగా టీమిండియా 256 పరుగుల భారీ స్కోరు సాధించి, జింబాబ్వేపై ఆధిపత్యం చూపింది. లీగ్ స్టేజ్‌లో సౌతాఫ్రికాపై ఓడిన తర్వాత జట్టు మళ్లీ స్థిరమైన రిథమ్‌లోకి చేరింది. ఆదివారం కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో ఎదురైన మ్యాచ్‌లో విజయం సాధించి సెమీస్‌లో అర్హత సాధించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఈ విజయాన్ని ప్రశంసిస్తూ, "కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా చాటింది. జింబాబ్వేపై అద్భుత ప్రదర్శన చేశారు. ఈ రిథమ్‌ను కొనసాగిస్తే సెమీస్‌లో మంచి అవకాశాలు ఉన్నాయి" అని అభిప్రాయపడ్డారు. భారత్ జట్టు సాహసోపేత వ్యూహంతో, ఫామ్ రీబోస్ట్ మరియు క్రీడాకారుల కచ్చిత ప్రదర్శనతో, టీ20 ప్రపంచ కప్ సూపర్ 8లో ఫ్యాన్స్‌కు గొప్ప స్ఫూర్తి అందిస్తోంది. మద్దతు చెబుతున్న అభిమానులు జట్టుకు వర్క్‌రేట్‌లో కొనసాగిస్తూ సెమీస్‌లో విజయం సాధించాలని ఆశిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com